


# సరస్వతి నమస్తుభ్యం

- [illegible] వెంకటేశ్వర్లు

నిజమే! కాలు వాచింది! కాలుమీద ఎవ్వర్నీ చెయ్యి వెయ్యనివ్వడంలేదు శివయ్య! గోలుగోలున ఒకటే ఏడుపు!

ఎవరికితోచిన సలహాలు వాళ్ళిస్తున్నారు! రత్తమ్మ కొడుకుని పట్టుకుని బిగ్గరగా ఏడుస్తోంది!

గుర్నాదం పొడిపంచె చుట్టబెట్టుకుని – దొరయ్య ఇంటికి వెళ్ళి రెండు వందలు అప్పు తెచ్చాడు! శివయ్యని తీసుకుని పట్నం బైలుదేరాడు! రెండుమెతుకులు నోట్లోవేసుకోకుండానే!

గుర్నాదం ఆ వెళ్ళడం – వెళ్ళడం బస్సుపట్టుకుని పట్నం వెళ్ళి శివయ్య కాలుకి పట్టీ వేయించి – మళ్ళీ లాస్ట్‌బస్‌లో ఊరు దగ్గర దిగి – చీకట్లో కుర్రాణ్ణి మోసుకుంటూ ఇంటికి చేరేటప్పటికి అర్ధరాత్రి అయింది!

జేబు పూర్తిగా ఖాళీ అయింది కూడా!

అంతవరకూ రత్తమ్మ బిడ్డకోసం – పెనిమిటి కోసం గుడిదీపం అరుగుమీద పెట్టుకుని

శివయ్యకి ఎల్లాగైనా సరే – హైస్కూల్లో చదువుకోవాలని వుంది! కానీ ఎం చేస్తాడు?

కష్టాలు ఒకదానిమీద ఒకటి వచ్చిపడి ఆ పసిమనసుని బెదిరిస్తున్నాయి!

మొదటిది తల్లి జబ్బు! శివయ్య తల్లి రత్తమ్మ! చాలాకాలంనుండీ ఉబ్బసంతో బాధపడుతోంది! ఒంట్లో ఓపికున్నంత కాలం అల్లాగే చేసింది! ఇంక చెయ్యలేకపోతోంది! అమ్మకి సాయంగా ఇంట్లో ఉండిపో – సదివిన సదువు సాల్లే అనేవాడు శివయ్యతో తండ్రి గుర్నాదం!

కాని రత్తమ్మ మాత్రం కొడుకుని చదువు మానిపిస్తానంటే ఒప్పుకోడంలేదు!

శివయ్య తండ్రి గుర్నాదం చాలా కాలం మగ్గం నేసి కుటుంబాన్ని పోషించాడు రెక్కాడినా డొక్కాడని కాలం వచ్చేక – మగ్గం కట్టిపెట్టి సైకిల్‌మీద బట్ట లమ్ముతూ సంసారం లాక్కొస్తున్నాడు!

వయసు పైబడ్డాక గుర్నాదం సైకిల్‌మీద కూడా తిరగలేకపోతున్నాడు!

ఆడపిల్ల పెళ్ళికి చేసిన అప్పు – నానాగడ్డీ కరిచి తీర్చుకొచ్చేసరికి ఆరేళ్ళుపట్టింది! ఆ అప్పు తీరేటప్పటికి రెండు జతల టైర్లు అరిగాయి సైకిల్‌కి!

సందు చివర గుర్నాదం సైకిల్‌ను నడిపించుకుంటూ వస్తున్నాడు నీరసంగా! ఎంత దూరంనుంచి నడిపించుకొస్తున్నాడో?

శివయ్య తండ్రికి ఎదురెళ్ళాడు!

ఒరేయ్ శివా! సైకిల్‌కి పాచీ వేయించుకురా! వెదవ్వాళ్ళు! దారి తెన్నూ లేవ్! బట్టల మూట యింట్లోపెట్టి సైకిల్ శివయ్యచేతి కిచ్చాడు, గుర్నాదం!

సైకిల్ తీసుకుని వెళ్ళాడు శివయ్య!

గుర్నాదం నీరసంగా గోడకు జేర్లబడ్డాడు!

ఈరోజు అసలు అమ్మకాల్లేవు! ఎండంతా తనపరమే అయిపోయింది! దానికితోడు సైకిల్ పెట్టిన యిబ్బంది ఒకటి!

ఏణ్ణీలు పెట్టాను! ఓ చెంబుడు పోసుకురా!

రత్తమ్మ కేకేసింది!

మును చీకట్లు కమ్ముకుంటున్నాయి!

గోరువెచ్చని నీళ్ళు ఒంటిమీద పడుతుంటే – అలిసిన ప్రాణాలు గూళ్ళు చేరుకుంటున్నట్లని పించింది గుర్నాదానికి!

ఇంతలో హఠాత్తుగా వీదిలో శివయ్య ఏడుపు వినిపించింది! ఇంటిముందు ఒక్క పొగైన అలజడి! రత్తమ్మ ఏడుపు మొదలెట్టింది! గుర్నాధం తడిబట్టలోనే వీదిలోకొచ్చాడు!

శివయ్య సైకిల్‌మీంచి పడ్డాడు! కాలు విరిగింది!

పట్టు ఎక్కడ దాపునుండో వయిత్యుడొచ్చాడు! ఇదిగో యిక్కడ చూడండి! కాలు వాచింది! ఎవరో అన్నారు

ఎదురు చూస్తూనేవుంది!

శివయ్య ఏడ్చిఏడ్చి అలిసిపోయి నిద్రలోకి జారుకున్నాడు!

అరుగుమీదే తువ్వాలు పరుచుకుని పడుకున్నాడు గుర్నాదం!

గుర్నాదం తోటివాళ్ళంతా ఏదో దారి వెతుక్కొని నేతపని వదిలేసారు చాలా ఎళ్ళక్రితమే! గుర్నాధానికి వేరే త్రోవ కన్పించలేదు! తన తండ్రి కొంచెం జ్ఞాని! బగవచ్చింతన ఎక్కువ! నేతపనితో గుర్నాధం తండ్రికి మంచిపేరుండేది! ఎప్పుడూ ఏవో తత్వాలు పాడుకుంటూ – నియమనిష్ఠలుగా జీవితంగడిపే వాడాయన!

చిన్నప్పుడు – గుర్నాధాన్ని చదువుకోమని పోరేవాడు! చాలాసార్లు గుర్నాదాన్ని వీదినిబడి కొట్టుకుంటూ తీసుకెళ్ళి బళ్ళో దిగబెట్టే వాడాయన!

గుర్నాధం బళ్ళో ఉంటేనా! తండ్రిని తప్పించుకుని తిరుగుతూ ఊళ్ళో జట్టుకట్టి బడి ఎగ్గొట్టేవాడు!

ఆదేమిటో చదువంటే గుర్నాదానికి ఎక్కళ్ళేని భయం పట్టుకుంది!

చివరికి తండ్రికి యిష్టంలేకపోయినా మగ్గం ఎక్కాడు గుర్నాధం! ఎక్కిన మరుక్షణం సంసారం బరువు కూడా మీద పడింది! ఏళ్ళు పదిన [illegible] అయింది అతనికి!

విప్పేకొద్దీ మరోపక్క బిగిసిపోతూ ఎంత విరాకుపరుస్తుంది చిక్కుపడ్డ దారం?

తన కళ్ళముందే - నేత చీరల అమ్మకం బాగా పడిపోసాగింది! మిల్లు బట్టకున్న ఆదరణలో వెయ్యోవంతు కూడా నేత. చీర పోటీచెయ్యలేక పోయింది!

తెల్లవారగట్ల మొదలు.... మళ్ళీ రాత్రి వరకూ వేశంలోని నాగరికతకు గుండెకాయలా మ్రోగిన మగ్గం, క్రమేపీ మౌనంవహించింది!

సొసైటీ ఉజ్వలంగా నడిచిన రోజులూ - పూర్తిగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన రోజులూ - రెండూ వెలుగు నీడల్లా గుర్నాధాన్ని విభ్రాంతుణ్ని చేసాయి!

ఏనాడూ అరుగుదిగని గుర్నాథం బట్టల మూట సైకిల్‌కి కట్టుకుని రోడ్డెక్కవలసివచ్చింది! గుర్నాథం ముగ్గురు పిల్లల తండ్రయ్యాడు! పెద్దవాళిద్దరూ ఆడపిల్లలు! మూడో సంతానం శివయ్య!

ఆడపిల్ల లిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేసరికి గుర్నాధానికి నడి వయస్సు దాటిపోయింది!

శివయ్య తెలివైనవాడే! అయిదో తరగతి దాకా ప్రతి ఏడూ వాడికి అన్నీ ఫస్టు మార్కులే! దస్తూరీ చూస్తే ముత్యాలకోవా! వాడికి చదువుమీద ఉన్న మమకారం చూస్తే - తాత పేరెట్టినందుకు అన్నీ ఆయన పోలికలే వచ్చేయేమో అన్పిస్తుంది!

శివయ్యని పెద్ద స్కూల్లో జేర్పిస్తే ఖర్చు తట్టుకోగలనా?

పుస్తకాల కనీ, ఫీజులకనీ, పెన్నులకీ, బట్టలకీ డబ్బు ఎక్కణ్నుంచి తేవడం? ఊహూ ! లాభంలేదు! వీణ్ణి ఏదో పన్లో పెట్టేయడం మంచిది!

"ఇంకా పడుకోలేదా?" రత్తమ్మ అభిమానంగా అడిగింది గుర్నాథం బుజంపై చేయివేసి!

"ఊహూ(!"

గుర్నాధం ఆలో చనల్లోనే రాత్రి కరిగిపోతోంది!

మళ్ళీ తెల్లవారగట్ల లేచి ఏడుస్తూ కూర్చున్నాడు శివయ్య!

మర్నాటి నుంచే కాలుకి కట్టు విప్పే రోజు లెక్కెట్టుకోడం మొదలెట్టాడు శివయ్య!

ఎటు కదిల్నా కాలు నెప్పి! కదలకుండా కూచుంటే నడ్డి నెప్పి!

రత్తమ్మకి బాగా పనెక్కువైంది! ఆయాసపడుతూ అలా చేస్తూనేవుంది!

శివయ్యతో ఊళ్ళో బళ్ళో చదువుకొన్న సీనూ, దుర్గారావు, వాసు శివయ్యని చూడ్డాని కొచ్చారు!

"రండ్రా! రండ్రా! అమ్మా! సీనూ, దర్గయ్య, వాసుగాడూ వచ్చేరే!" వారం రోజుల్నుంచి ఆటా పాటా లేకండా పడున్న శివయ్యకి, నేస్తాల్ని చూస్తే కాలు నెప్పి అంతా మరుపున పడిపోయింది!

సీనూ, దుర్గయ్య, వాసు హైస్కూల్లో చేరతారట! కాకీ లాగూ, తెల్ల చొక్కాలు కుట్టించుకొంటున్నారట! అది పెద్ద స్కూలు కనుక పెద్ద మేష్టర్లు ఉంటారనీ.... స్కూల్లో పిల్లలందరూ ఒకే రంగు డ్రస్ వేసుకొంటారనీ... వాసుగాడు చెప్పినప్పుడు శివయ్య కళ్ళు మిలమిలా మెరిశాయి!

"అవును.... కిందటేడు.... ఆగస్టు పదిహేను రోజున పక్కింటివాళ్ళబ్బాయి రాజాతో తను పెద్ద స్కూలు కెళ్ళాడు! ఆ స్కూలు ఎంత బాగుందో? తనకు బాగా నచ్చింది! ప్రార్థన చేస్తున్నప్పుడు పిల్లలంతా బారులు తీర్చి నిశ్శబ్దంగా నిలబడ్డప్పుడు తాను దూరంగా నించుని చూసాడు! జండా వందనం తర్వాత మేష్టర్లూ, హెడ్‌మాష్టారూ అందరూ ఉపన్యాసాలిచ్చేరు! ఆ తర్వాత అచ్చం .. పెద్ద వాళ్ళలాగే స్కూలుపిల్లలు మైకుముందు మాట్లాడారు! కొందరైతే ఇంగ్లీషులో కూడా మాట్లాడారు!. .."

"ఏరా! నువ్ పెద్ద స్కూల్లో చేరవా?" అడిగాడు సీనుగాడు ఆత్రంగా!

"ఎల్లాగరా! మరి నాకు కాలు విరిగిందిగా! రెండు నెలలదాకా మంచం దిగకూడదని డాక్టర్‌గారు చెప్పారు" శివయ్య నిరాశగా అన్నాడు!

శివయ్యకేసి జాలిగా చూసారు వాసుగాడు, దుర్గయ్యా!

"కట్టు విప్పేక చేరచ్చుగా!" వాసుగాడు సలహా యిచ్చాడు!

"ఏమో? మానాన్నకి నన్ను చదివిద్దామనిలేదురా! మా అమ్మ మాత్రం 'చదువుకుందుగాన్లే' అంటుంది."

"అమ్మ లంతా మంచివాళ్ళే- కదరా?" దుర్గయ్య సీను, వాసులను అడిగాడు!

తలూపారు వాళ్ళిద్దరూ!

"అవునూ! మీ నాన్న బళ్ళోకి వెళ్ళద్దంటే....!"

శివయ్య సమాధానం చెప్పలేదు! మౌనంగా చూస్తూవుండిపోయాడు!

".. . తన నేస్తాలంతా పెద్దస్కూల్లో బాగా చదువుకుంటారు! తానేమో! బట్టల కొట్లోనోలేదా మగ్గం మీదో పనిచేసుకుంటూ బతకాలి! వీళ్ళంతా అయిదో తరగతిలో నాకంటే తక్కువ మార్కులొచ్చినవాళ్ళు కారూ? తన దస్తూరీ కూడా మేష్టారు అస్తమానం మెచ్చుకొనేవారు...

"ఎల్లాగైనాసరే. అమ్మచేత నాన్నకి చెప్పించాలి! పెద్దస్కూల్లో చేరాలి!"

శివయ్య పసిమనసు ఆశనిరాశల్లో ఊగిసలాడుతోంది!

"వెళ్ళొస్తాంరా! టైలర్ దగ్గర్నుంచి కొత్త లాగు చొక్కాలు తీసుకెళ్ళాలి!" అంటూ వీధిలోకి పరుగుతీసారు వాసు, సీనూ, దుర్గయ్య!

శివయ్యకి ఏడుపొచ్చింది. తన దగ్గరగా వచ్చిన అమ్మని పట్టుకుని బోరుమని ఏడిచేసాడు!

"ఏంట్రా? ఏమైంది?" కంగారుపడిపోతూ అడిగింది రత్తమ్మ!

"అమ్మా! నేను పెద్ద స్కూల్లో చేరతానే! బాగా చదువుకుంటానే! నాన్నతో చెప్పవూ? సీనూ, దుర్గయ్యా, వాసుగాడూ .. అందరూ.., అందరూ.. చేరుతున్నారే! మరి వాళ్ళకన్నా నాకు మార్కులు ఎప్పుడూ ఎక్కువగానే వస్తాయిగా...!"

రత్తమ్మ ప్రేమగా శివయ్యని ముద్దాడింది!

# మన్‌మోహన్ మోహం



కొంతమంది ఊహించినట్లు మన్‌మోహన్ దేశాయ్ రిటైరవ్వటంలేదు. దర్శకత్వానికి గుడ్‌బై కొట్టేముందు ఒక చిత్రం తీయాలనుకుంటున్నా రాయన. ఏదైనా తన చిత్రం ప్రివ్యూ వుందంటే అతిథుల్ని ఆహ్వానించి తాను తప్పుకుంటారట ఎటువంటి కామెంట్సు వస్తాయోనని!

గంగా-జమున-సరస్వతి ఫ్లాప్ కావటంతో చిత్ర రంగానికి ఆయన కొద్దిగా దూరమయ్యారు. మళ్ళీ యిప్పుడు సినిమా తీయాలని ఆరాట పడుతున్నారట. సమస్యల్లా ఏమిటంటే అమితాబ్ లేందే ఈయనకు చిత్రం తీయాలనిపించదట. తనతో ఫ్లాప్ సినిమా తీసే వారితో పని చెయ్యనని అమితాబ్ ఒకవైపు మొత్తుకుంటుంటే ఈయనగారు బచ్చన్‌తోనే సినిమా తీయాలంటున్నారట. ఇదెక్కడి అభిమానమో మరి...!

## సరస్వతీ నమస్తుభ్యం

"మీ నాన్నతో నేన్చెపుతాలే! ఏడవకు! అమనిషి అల్లాంటోడు కాదు! ఆయన నొసట రాత బాగోలేకగానీ.. నిన్ను బళ్ళో ఎయ్యటం ఆయనికి మాత్తరం యిష్టంగాదూ! " సణుక్కుంటూ లోపలికి నడిచింది రత్తమ్మ!

స్కూళ్ళు తెరిచారు!

ఆ రోజు కొత్తబట్టలు వేసుకొని సీనుగాడూ వాళ్ళూ పెద్దబళ్ళో చేరడానికి వెలుతుంటే శివయ్య మనసు గిలగిల్లాడిపోయింది!

వాళ్ళ కొత్తపుస్తకాలు ఒక్కొక్కటీ చేతోట్టి పట్టుకుని చూడసాగాడు! పేజీలమధ్య వాసన చూసాడు! ఆహ్! ఎంత మంచివాసన!

'మీ నాన్న ఏవన్నాడ్రా?' అడిగాడు సీను!

ఏమో! మా అమ్మ అడిగితే 'ఇంకా కట్టు విప్పేక కదా! అప్పుడు చూద్దాం' అన్నార్ట!"

'వెళ్ళొస్తాం!'

వాళ్ళు వెళ్ళిపోయాక శివయ్య మళ్ళీ ఏడ్చాడు!

దేవుడా! నాన్నకి నువ్వైనా చెప్పు! నన్ను స్కూల్లో చేర్పించమని చెప్పవూ? నీ దయవల్ల నాన్న నన్ను పెద్ద స్కూల్లో చేరిస్తే – రోజూ నీకు దండం పెడతాను!'

శివయ్యా దూరంగా కన్పిస్తున్న శివాలయం గోపురానికి దండంపెట్టుకున్నాడు మనస్సులో!

సాయంత్రం

గుర్నాధం ఏవో లెక్కలు చూసుకుంటుంటే – నెమ్మదిగా పిల్చాడు శివయ్య! "నాన్నా!"

'ఏరా! బైటికి తీసుకెళ్ళాలా?

'ఊహూఁ!"

"మరేంటి?"

'నన్ను నన్ను పెద్దబళ్ళో జేర్పించవూ? బాగా చదువుకొంటాను నాన్నా!'

గుర్నాదం మౌనంగా కొడుకు మొహంలోకి చూసాడు!"

పెద్ద బళ్ళో చదువుకుంటే ఎంత ఖర్చు అవుతుందో తెలుసా?"

అడ్డంగా తలూపాడు శివయ్య!

'చాలా డబ్బుండాల హాయిగా నిన్ను దొరయ్యగారి బట్టలకొట్లో పెడతాను! నక్కగా పన్జేసుకో! అయినా నీకు యింకా మంచం దిగడానికి నెల్రోజులు దాకా కుదర్దు గదా! తర్వాత ఆలోచిద్దాంలే!'

గుర్నాధం అలా అన్నాడేకానీ లోపల ఎంతో బాధపడ్డాడు! ఒక్కగా నొక్క కొడుకు. చదువుకోసం ముచ్చటపడుతుంటే తాను సదివించలేకపోతున్నాడు! ప్చ్! కానీ చేసేదేముంది? తానా? ఆనాటి కానాటికి ఒంగిపోతున్నాడు! కొడుకుని ఏదో పరకో సంపాదించుకునేవాళ్ళా తయారు చేయాలిగానీ ఏళ్ళతరబడి సదువుకుంటూ కూసుంటే సంసారం ఎల్లా సాగుతుంది? కుర్రవెదవ నాల్రోజులు కొట్లో పని అలవాటైతే సదువుసంగతి వాడే మరిసిపోతాడు సమాధానపరుచుకున్నాడు గుర్నాధం!

మరో నాల్రోజులు పోయేసరికి గుర్నాధం రెండో కూతురు వరాలు తమ్ముణ్ణి చూడ్డానికొచ్చింది!"

వరాలక్క కొడుకు ఎంత బావున్నాడో! 'చాలా ముద్దొస్తున్నాడు! మంచంమీద కూర్చునేవాణ్ణి ఒళ్ళో కూర్చోబెట్టుకుని ముద్దులాడేడు శివయ్య!"

రాత్రి గుర్నాధం భోజనం చేస్తుంటే అడిగింది వరాలు!

'నాన్నా! తమ్ముణ్ణి హైస్కూల్లో చేర్పిస్తావా?' ఒక్కగా నొక్క తమ్ముడు పెద్ద చదువులు చదివితే బాగుండును అన్న ఊహవుంది ఆమెకు మనస్సులో!

సావిట్లో మంచంమీద పడుకొన్న శివయ్య చెవులు రిక్కించాడు!

గుర్నాదం గొంతు విన్పించింది! "లాభంలేదే అమ్మాయ్! ఆ సదువులు మనం సదివించలేం! ఫీజులకనీ, పుస్తకాలకనీ, డబ్బు ఎక్కణ్ణుంచి తేగలను? ఒక్క తెల్ల కాయితాల పుస్తకం బజార్లో మూడున్నర రూపాయలు అమ్ముతోంది తెల్సా?"

"వాడు బాగా సదువుతాడు గదయ్యా!" వరాలు ఏదో చెప్పబోయింది!

గుర్నాధం అందుకొన్నాడు! అదేనే నా బాధ! వాడు సరిగ్గా సదవకపోతే . వాడి ముచ్చటకోసం ఏదో ఒకటి రెండేళ్ళు సదివిద్దును! ఆ పెద్ద స్కూల్లో కూడా వాడన్నీ 'ఫస్ట్'లో ప్యాసైపోతాడు! ఆ తర్వాత కాలేజీ అంటాడు! ఆ తర్వాత ఊహూఁ! సదువుకి అంతెక్కడుందే? వాడి సదువుని భరించే ఓపిక నాకులేదు! వరాలూ! మన్లాటోళ్ళింట్లో అంత తెలివైనవోడు పుట్టడం కూడా తప్పే అమ్మ! దొరయ్యగారి షాపులో పెడదావనుకుంటున్నాను!

వరాలూ, రత్తమ్మా ఏం మాట్లాడలేదు!

తండ్రి అడుగుల చప్పుడువిని శివయ్య నిద్ర అభినయించాడు!

"అన్యాయం కాదూ? బాగా చదువుతున్నానని చదువు మానిపించేస్తాడా? దొరయ్య కొట్లో పన్జేయకూడదు! దొరయ్య ఎప్పుడూ ఎవరో ఒకర్ని తిడుతూనేవుంటాడు !'

నోట్లో చుట్ట . పెద్ద బొజ్జ ఆరడుగుల మనిషి దొరయ్య రాక్షసుడిలా అన్పించసాగాడు శివయ్యకి!

చిన్న కునుకుపట్టింది శివయ్యకి!

"స్కూలుకి వెలుతుంటే – రోడ్డు కడ్డంగా నిలబడి తన పుస్తకాల సంచీ లాక్కుని ఒక్కొక్క పుస్తకాన్నీ తీసి ముక్కలుముక్కలుగా చింపేస్తున్నాడు దొరయ్య! "అహ్హహ్హ ' అంటూ భయంకరంగా నవ్వుతున్నాడు! శివయ్య బిగ్గరగా ఏడుస్తున్నాడు!

'ఏరా! శివయ్యా! ఏవైంది??" కొడుకుని తట్టి లేపాడు గుర్నాధం!

'ఏదైనా పీడ కల వొచ్చిందా?'

"మరేమో మరి. దొరయ్య. నా పుస్తకాల్ని.." శివయ్య మాట పూర్తికానివ్వలేదు గుర్నాధం!

'ఏడిసావ్! అర్థంలేని మాటలూ నువ్వూనూ! ఇదిగో! మంచినీళ్ళు తాగ ఒత్తిగిలి పడుకో!"

శివయ్య మంచినీళ్ళు తాగిపడుకున్నాడు!

మర్నాడు వరాలు వెళ్ళిపోతూ శివయ్య చేతిలో పది రూపాయలు పెట్టింది!

చేతిలో రూపాయల్ని చూసేసరికి – శివయ్యలో కొత్త ఉత్సాహం పొంగులెత్తింది!

ఇంకా నెల్లాళ్ళుదాకా ఎలాగా కట్టు విప్పరు! ఈలోగా ఇంట్లో కూచుని – నోట్సులన్నీ రాసేసుకుంటే? సీనుగాణ్ణి నోట్సులు తెచ్చిపెట్టమని అడగాలి!

## రేఖ ఉబలాటం



'నగీనా'లో శ్రీదేవిలా నాగరాజు నృత్యం చేయాలన్న రేఖ ఉబలాటం త్వరలో తీరబోతున్నది. శ్రీదేవేనా గొప్ప. ఆ నృత్యం నేనూ చేయగలను అంటూ 'శేష్‌నాగ్' చిత్రంలో నటించేందుకు ఒప్పుకున్నదట రేఖ. తనకన్నా శ్రీదేవికే పేరున్న దనటాన్ని ససేమిరా ఒప్పుకోని రేఖ ఈ సాహసానికి పూనుకుంటున్నది- పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు నగీనాలో అమ్రిష్‌పురి బదులుగా ఈ చిత్రంలో డానీ నటిస్తున్నాడట శ్రీదేవి చిత్రంతో పోలిస్తే సెట్టింగులకు ఏమంత భారీ యెత్తున ఖర్చు పెట్టటం లేదట. సెట్టింగులు ఎలా వున్నా నృత్య దర్శకుడు సరోజ్ మాత్రం రేఖ చేత నాగరాజు నృత్యం చేయించేందుకు నానాపాట్లు పడుతున్నాడట. మరి ఒరిజనాలిటీ రావాలిగా! రేటు తక్కువని బుక్ చేసిన నిర్మాతలు పాలలో నే మునుగుతారో, నీళ్ళలో నే మునుగుతారో రేఖకే తెలుసంటున్నారు చిత్ర రంగ ప్రముఖులు!

కాదు పదిసార్లంటాను. నా కొడుక్కి, నీ కొడుక్కి సాపత్యమా,? రేపు నా కొడుకు కలక్టరవుతాడు. మరి నీ కొడుకో! బివానుద్యోగం కూడా రాదు. అయినా ఎదవ ఏడుపు! నా బిడ్డని సూసి కళ్ళలో నిప్పులోసుకుంటున్నారు అంటూ మెటికలు విరిచింది సీతాలు.

రత్తాలూ వూరుకోలేదు. ఇద్దరూ ఘోరంగా పోట్లాడుకున్నారు. నలుగురూ ఆపకపోతే కొట్టుకొనే వాళ్ళేమో కూడా.

తగవు పూర్తిగా సద్దుమణిగాక, సీతాలు అతి జాగ్రత్తగా దాచిన డబ్బుల డబ్బా తెచ్చి, అందులోని చిల్లరంతా కింద పోసి లెఖ్ఖ పెట్టింది. అదీ, యజమానురాలి దగ్గర దాచిన రెండు వందలూ కాక ఇంకో మూడు వందలు కావల్సొచ్చి, ఆ డబ్బు తమ ఇళ్ళకొనస్త దగ్గరగా వున్న షావుకారు దగ్గర వడ్డీకి తెచ్చి ఎలా అయితేనేం రాజుని కాన్వెంటులో చేర్పించింది.

నీట్‌గా డ్రస్ చేసుకుని, పుస్తకాలు, బేగ్ తీసుకొని రిక్షాలో వెళ్ళే కొడుకుని చూసుకొని మురిసి పోయారా తల్లిదండ్రులు.

"ఈడుగనా కలకటేరయితే ఇంటి నిండా సారా బుడ్లే" అనుకున్నాడు నరసయ్య.

"అబ్బ! ఇప్పుడే కలకటేర్లాగున్నాడు బిడ్డ! ఈడు నిజంగా కలకటేరవుతే.... అమ్మగారు కట్టుకునే సుమంటి సీర్లు కట్టచ్చు" అనుకుంది సీతాలు.

తండ్రి రిక్షాలో కూర్చుని దర్జాగా స్కూల్‌కెళ్తున్న రాజుకి ఆ గూడెంలో గౌరవం పెరిగిపోయింది.

శిథిల చిరిగిపోయిన బట్టలతోనూ, చెప్పుల్లేని కాళ్ళతోనూ, తైల సంస్కారం లేని జుట్టుతోనూ ఏదో నేరం చేసినట్టు బడిగొదిగి వెళ్తుంటే, రిక్షాలో వెళ్తున్న రాజు, ఏనుగంబారీ మీద ముత్యాల పల్లకీలో కూర్చుని పురవీధులు పరికిస్తూ హుందాగా సాగిపోయే చక్రవర్తిలా ఫీలయిపోతున్నాడు.

పదిహేను రోజులు కొత్త వింతగా గడిచింది రాజుకి. అయితే క్రమేపీ రిక్షాలో దిగిన రాజుని చూసి "రిక్షావాడి కొడుకు" అంటూ పిల్లలు గుసగుసలాడుకోవడం, టీచర్స్ సైతం వాణ్ణి చూసి అదోలా నవ్వుకోవటం వాడి పసి మనసుని చాలా బాధించింది. అయినా "కాన్వెంట్ చదువు" అని సరిపెట్టుకున్నాడు.

అయితే క్రమేపీ వాడు రిక్షాలో దిగుతుంటే "కార్లో దయచేశారా దొరగారు. ఎదురెళ్లి తీసుకు రండి" అంటూ పిల్లలు గేలి చేయసాగారు. ఫలితంగా వాడు తండ్రి రిక్షాలో పోను, స్కూల్ రిక్షాలోనే వెళ్తానంటూ మారాం చేశాడు. తప్పనిసరిగా స్కూల్ రిక్షా మాట్లాడింది సీతాలు.

ఓ రోజు రాజు మునుపు చదివిన స్కూల్ టీచర్ చలమయ్య అటుగా వచ్చి రాజుని గురించి అడిగాడు. సీతాలు గర్వంగా చెప్పింది వాడి స్కూల్ గురించి.

చలమయ్యకి రాజంటే ఓ ప్రత్యేకమైన అభిమానం వుంది. జాగ్రత్తగా చదివిస్తే వాడికి మంచి భవిష్యత్తు వుందని అతని నమ్మకం. అందుకే నరసయ్య వేసిన పీట మీద కూర్చుని "రాజు చదువెలా వుంది?" అనడిగాడు సంభాషణకి నాందిగా.

"బెమ్మాండంగా సదువు తున్నాడు. ఆడు సదివేది మామూలు సదువేటి! కానిమెంటు సదువు, గర్వంగా అంది సీతాలు.

ఆమె మాటలకి చిన్నగా నవ్వాడు చలమయ్య.

"చూడు సీతాలూ! మీ వాడు నిజంగానే పెద్ద చదువులు చదివి పైకి రావాలనుందా మీకు?" అన్నాడు.

"మరందుకేగా ఆణ్ని కానిమెంటులో ఏసింది" అన్నాడు నరసయ్య.

కాన్వెంట్‌లో చేర్చకపోతే పెద్ద వాళ్ళవరని మీ వుద్దేశమా?" చలమయ్య స్వరంలో రవంత తీక్షణత వుంది.

"ఆ! మీ బళ్ళల్లో తెలుగే సెప్పేది. కానిమెంటులో అయితే ఎంచక్క ఇంగిలీస్ సెప్తారు. పెద్దోళ్ళవాలంటే తెలుగుతో అవుద్దా? అందుకే మా క్లాసు బారమయినా ఇంగిలీసు బళ్ళో ఏశాం. ఇంక మా రాజిగాడు పెద్ద కలకటేరయి పోతాడు. అప్పుడింకో కలకటేరొచ్చి తన కూతుర్ని రాజిగాడి కిచ్చి పెళ్ళి సేసేత్తాడు. అప్పుడు మామ అద్దె రిచ్చా తెచ్చు కొక్కర్లేదు. సొంత రిచ్చా కొనుక్కోచ్చు" గర్వంగా అంది సీతాలు.

"సీ! యదవ మొకమా! నా కొడుకు, అల్లుడు కలకటేర్లయితే నేను రిచ్చా తొక్కుతానేటే. కొనేసి మన కొటిగోడికి బాడిక్కిచ్చేత్తాను" భార్య తెలివితేటలకి విసుక్కుంటున్నట్టు అన్నాడు నరసయ్య. వాళ్ళ అమాయకత్వానికి మనసులోనే జాలిపడ్డాడు చలమయ్య.

చూడు సీతాలూ! నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. ప్రతి వాళ్ళూ ఇంగ్లీష్ చదువుల కోసం పరిగెడుతున్నారే గానీ, పెద్ద వాళ్ళవ్వాలంటే ఇంగ్లీష్ మాత్రమే చదవాలని లేదు. అంతెందుకు కాన్వెంట్స్ వీధికి రెండున్నాయి ఈ రోజుల్లో. అందులో చదివిన వాళ్ళంతా కలెక్టర్లు, డాక్టర్లు అవుతున్నారా!?

మీకు తెలియదు గానీ చాలా మంది మేధావులు ఇంట్లో దీపంలేక వీధి లైట్లలో చదువుకుని పెద్ద వాళ్ళయ్యారు. అసలు పసివాళ్ళకి మాతృ భాషలో బోధించిందే బాగా అర్థం అవుతుంది. చెప్పిన భాష అర్థంకాక, అర్థం అయిన భాషలో చెప్పకా పిల్లలు నానా అవస్థ పడతారు. అంతేకాదు మానసికంగా కూడా దెబ్బ తింటారు.

కాస్త కూస్త చదువుకున్నవాళ్ళు తమ పిల్లల్ని కాన్వెంట్స్‌కి పంపుతున్నారంటే అర్థం వుంది. మీకు తెలుగే రాదే! వాడు చదివేది కరెక్టో, కాదో మీ కెలా తెలుస్తుంది! అందుకే నా మాట విని... వాణ్ని కాన్వెంట్ స్కూల్ మానిపించి హాయిగా మునుపు చదివిన స్కూల్లోకే పంపు" అనునయంగా అన్నాడు

